పెద్ద పుణ్యక్షేత్రాలకు వెళ్లాలనుకుంటేనో, లేదా సుదూర పర్యటక ప్రాంతాలకు పదిమందీ కలిసి పోవాలనుకుంటేనో మనం నెల ముందు నుంచే ప్లాన్ చేసుకుంటాం. అదే రెస్టారెంట్‌కి వెళ్లాలనుకున్నామంటే... ఇలా అనిపించిందో లేదో అలా అక్కడుంటాం. కానీ ప్రపంచంలోని కొన్ని ప్రత్యేక రెస్టారెంట్లలో విందు చేయాలంటే మాత్రం ముందుగా ప్లాన్ చేసుకోవాల్సిందే. కనీసం రెండు మూడు నెలలల నుంచి ఏడాది ముందు అనుకుంటే తప్ప అక్కడ భోజనాన్ని ఆస్వాదించలేని పేరెన్నికగన్న భోజనశాలలు ఉన్నాయి. విందు వినోదాల మేళవింపుగా ఉండే వీటికి అంత ప్రత్యేకత ఏంటో తెలుసుకుందాం!





# నెలల ముందు బుక్ చేసుకుంటేనే!







### పంచేంద్రియాలూ ఆస్వాదించేలా...

ఒకసారి ఇందులోకి ప్రవేశిస్తే... జిహ్వ మాత్రమే కాదు మనలోని పంచేంద్రియాలూ ఆనందానుభూతిని పొందేలా రూపొందించారు స్పెయిన్‌లోని సబ్‌లిమోషన్ రెస్టారెంట్‌ను. పన్నెండు మంది ఒకసారి కూర్చోగలిగే ఈ రెస్టారెంట్ గదిని ఆగ్‌మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీల మేళవింపుగా తీర్చిదిద్దారు. ప్రపంచంలోనే ఖరీదైన రెస్టారెంట్ల వరుసలో ముందుండే ఇందులో 20 రకాల వంటకాలతో భోజనాన్ని వడ్డిస్తారు. ఒక్కో పాకం వచ్చినప్పుడూ చుట్టూ ఉన్న గోడలూ, బల్ల సహా అన్నీ ఒక ప్రత్యేక థీమ్‌లోకి మారిపోతాయి. అంటే సముద్ర





